క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ

అర్వపల్లి: బిల్డింగ్ పెయింటర్స్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం అర్వపల్లిలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్థానిక కనకదుర్గ పెయింట్స్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లు, టీషర్టులను పెయింటర్స్‌కు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పొట్టిపాక సైదులు, రాయవరపు గోపి, శ్రీను, శేఖర్, అనిల్, సైదులు, శ్రీకాంత్, నాగరాజు, శ్రీను, వెంకన్న, నగేష్, రంజిత్, మహేష్, ఉప్పలయ్య, సాయి పాల్గొన్నారు.

మనుధర్మ శాస్త్రం ప్రతులు దహనం



ప్రతులను దహనం చేస్తున్న యువకులు

నాగారం : పూలే, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఎదుట మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర రాంబాబు మాట్లాడుతూ కుల, మత, లింగ వివక్షకు మనుధర్మ శాస్త్రమే కారణమన్నారు. మనుధర్మ శాస్త్ర పద్ధతులను అనుసరిస్తుండటంతో హక్కులను కోల్పోయామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగరాజు, నజీర్, నాగేష్, యశ్వంత్, మహేష్, రిత్విన్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆప్షన్లు ఇవ్వడం హర్షణీయం

అర్వపల్లి: వివిధ శాఖల్లో సర్దుబాటు చేసిన పూర్వ వీఆర్‌ఓ, వీఆర్‌ఏలను ప్రభుత్వం తిరిగి రెవెన్యూ శాఖలోకి ఆహ్వానిస్తూ ఆప్షన్లు ఇవ్వడం హర్షణీయమని పూర్వ వీఆర్‌ఏల సంఘ రాష్ట్ర కో చైర్మన్ దాసరి వీరన్న అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వీఆర్‌ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకురావాలని కోరారు. కొత్త రెవెన్యూ చట్టాన్ని స్వాగతిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

అర్వపల్లి: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. బుధవారం సెలవుదినం అయినప్పటికి సర్వే కొనసాగింది. ఈ సర్వేను అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, రామన్నగూడెం తదితర గ్రామాల్లో మండల పంచాయతీ అధికారి గోపి పరిశీలించారు. సర్వే పూర్తికావస్తున్నందున దరఖాస్తుదారులు సర్వే చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు నవీన్‌రెడ్డి, దస్తగిరి, మాగి నాగయ్య పాల్గొన్నారు.

పశువుల పాకల నిర్మాణాలు పరిశీలన

అర్వపల్లి: మండల వ్యాప్తంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో రైతులు, పాడిరైతులు పశువుల పాకల నిర్మాణాలను చేపడుతున్నారు. ఈ పథకం కింద రూ.83 వేలతో పాకల నిర్మాణం జరుగుతుంది. బుధవారం సీతారాంపురం గ్రామంలో పశువుల పాకల పనులను ఏపీఓ సీహెచ్.ఉపేందర్, ఈసీ నగేష్ పరిశీలించారు. త్వరగా వీటి పనులను పూర్తిచేయాలని రైతులను కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస వేడుకలు



ఆలయంలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్చకులు 10వ పాశురాన్ని పఠించారు. అలాగే మహిళలు స్వామి గీతాలు ఆలపించారు. సూర్యోదయానికి ముందే స్వామికి నివేదన జరిపారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి కుంకుమపూజ చేశారు. కార్యక్రమంలో అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా క్రిస్మస్

క్రిస్మస్ పర్వదినాన్ని బుధవారం సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, సూర్యాపేట డీఎస్పీ రవి దంపతులు పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అయా మండలాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. – సాక్షి, నెట్‌వర్క్



సూర్యాపేట : సిలోయం చర్చిలో పాస్టర్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



సూర్యాపేట : సెయింట్ బాప్టిస్టు చర్చి ప్రార్థనలో పాల్గొన్న డీఎస్పీ దంపతులు



సెయింట్ బాప్టిస్టు చర్చిలో మాట్లాడుతున్న రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి



సూర్యాపేట సెయింట్ బాప్టిస్టు చర్చిలో గీతాలు ఆలపిస్తున్న మహిళలు



సూర్యాపేట : సిలోయం చర్చిలో క్రీస్తు సందేశం ఇస్తున్న పాస్టర్, ప్రార్థనలకు పెద్ద సంఖ్యలో హాజరైన క్రైస్తవులు



సూర్యాపేట : మన్నా చర్చిలో ప్రార్థనలకు హాజరైన క్రిస్టియన్లు



సూర్యాపేట : న్యూలైఫ్ మినిస్ట్రీస్ చర్చిలో కేక్‌కట్ చేస్తున్న క్రైస్తవులు



సూర్యాపేట : కరిమేల్ ప్రేయర్‌హౌస్‌లో శుభాకాంక్షలు తెలుపుతున్న వేణారెడ్డి



అర్వపల్లి : తిమ్మాపురం చర్చిలో కేక్ కట్ చేస్తున్న మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, చంద్రశేఖర్



అర్వపల్లి : రామన్నగూడెం చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



పెన్‌పహాడ్ : అనంతారంలో డబ్ల్యూఎంఈ సీయోను చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్ జాన్‌మార్క్



తిరుమలగిరి: కవనెంట్ చర్చిలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న భక్తులు



తిరుమలగిరి : బహుమతులు ప్రదానం చేస్తున్న చర్చి నిర్వాహకులు



చివ్వెంల : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



ఆత్మకూర్ (ఎస్) : పాతర్లపహాడ్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఎస్‌ఐ శ్రీకాంత్‌గౌడ్



నూతన్‌కల్ : పెదనెమిల చర్చిలో క్రిస్మస్ వేడుకలకు హాజరైన భక్తులు



నాగారం : సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు



నాగారం: వర్ధమానుకోటలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



మద్దిరాల : కేక్‌కట్ చేస్తున్న చెవిటి వెంకన్న యాదవ్ తదితరులు



తుంగతుర్తిలోని సీఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

వాజ్‌పేయి జీవితం స్ఫూర్తిదాయకం



చివ్వెంల : సూర్యాపేటలో వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



నూతన్‌కల్ : మాజీ ప్రధాని జయంతి సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసుకుంటున్న నాయకులు

చివ్వెంల(సూర్యాపేట) : భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి జీవితం స్ఫూర్తిదాయకమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం చివ్వెంల మండల పరిధి దురాజ్‌పల్లి గ్రామ శివారులోని వివేకానంద వృద్ధాశ్రమంలో అన్నదానంతో పాటు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కర్నాటి కిషన్, జుట్టుకొండ సత్యనారయణ, సలిగంటి వీరేంద్ర, అబీబ్, చల్లమల్ల నర్సింహ, శ్రీనివాస్, సైదులు, మల్సూర్ గౌడ్, జానయ్య, లక్ష్మణ్‌రావు, రమేష్, లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలో వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని ఆశయాల సాధనకు కృషిచేయాలన్నారు. నైతిక విలువలతో కూడిన రాజకీయాలను నడిపిన చరిత్ర వాజ్‌పేయికే దక్కిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, సోమయ్య, దీన్‌దయాళ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, బొల్లు మల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, ఉపేందర్, దార లక్ష్మి పాల్గొన్నారు.

నూతనకల్ : మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కప్పల హన్మంతు, మారగాని ముత్తయ్య, బండపల్లి సురేందర్, చందుపట్ల సుధాకర్, ఉప్పలయ్య,అనంతరెడ్డి పాల్గొన్నారు.

తుంగతుర్తి: మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకలను బుధవారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం ఉప్పలయ్య, బోనగిరి వెంకన్న, కొల్లూరి లింగస్వామి, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్నధాన్యం కొనుగోళ్లను పూర్తిచేయాలి

అర్వపల్లి: సన్నధాన్యం కొనుగోళ్లను వెంటనే పూర్తిచేయాలని సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. అర్వపల్లిలో ధాన్యం కొనుగోళ్లు నెమ్మదిగా జరుగుతుండటంతో రైతులుఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వర్షాలతో ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. అర్వపల్లిలోని సన్నధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇంకా 5 లారీలకు పైగానే ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని చెప్పారు. వెంటనే కొనుగోళ్లను పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

సీపీఐలో చేరిక

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన తట్టు నర్సయ్య, మరికొందరు సీపీఐ(ఎంఎల్) నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి, ఎం.లక్ష్మయ్య, ఫయాజ్, మల్లయ్య, ప్రభాకర్, ఇక్బాల్, సత్తయ్య, శ్రీను, కొమురయ్య పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలు

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలను పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధ్య ఫౌండేషన్ నాయకులు భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జయపాల్ నాయక్, కలవాల నరేష్, తునికి బద్రి, శ్రీనివాస్, దువ్వ గిరి, మొగిలి ప్రసాద్, చిరంజీవి, దారా శ్రీనివాస్, అరె శేఖర్ రెడ్డి, శంకర్ నాయక్, శరత్, అభిలాష్, ప్రసన్న కుమార్, వెంకన్న నాయక్, ధారాసింగ్, తాడోజు ఆచారి, వెంకట చారి పాల్గొన్నారు.

నూతనకల్: ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు జైపాల్‌నాయక్, బాణోతు వెంకన్న, వీరానాయక్, ఎర్రోజు కృష్ణ, జూలూరి కేశవచారి, లింగాల వెంకన్న, వెంకటచారి, సదానందచారి ఉన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ తాడోజు శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలను బుధవారం తిరుమలగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ ఇన్‌చార్జి మొగిలి ప్రసాద్ పాల్గొన్నారు.



తిరుమలగిరి : వేడుకల్లో పాల్గొన్న నాయకులు

పేదలకు దుస్తులు పంపిణీ

అర్వపల్లి: ఆరాధ్య ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ ఫౌండేషన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ వెంకటేశ్వర్లు గౌడ్ కోరారు. ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ జన్మదినం సందర్భంగా బుధవారం అర్వపల్లిలో నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొమ్ము విజయ్‌కుమార్, పి.మధు, శిగ రవి, వజ్జె వీరయ్య, కరుణకుమార్, నాంగేంద్రచారి, శివ, జైపాల్ నాయక్, తాడోజు ఆచారి, బద్రి పాల్గొన్నారు.

‘ఇందిరమ్మ’కు సర్వర్ కష్టాలు !

- సిగ్నల్, సర్వర్ సమస్యతో యాప్‌లో అప్‌లోడ్ కాని వివరాలు
- మందకొడిగా ఆన్‌లైన్ ప్రక్రియ
- పెన్‌పహాడ్ మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు వచ్చిన దరఖాస్తులు 12,156



దూపహాడ్‌లో యాప్‌లో సేకరించిన వివరాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వరరావు

గడువులోగా పూర్తి చేయాలి



మండలంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ ప్రారంభమైంది. గడువులోగా సర్వే పూర్తి చేస్తాం. కొన్ని పంచాయతీల్లో సర్వర్, నెట్‌వర్క్ సమస్య వేధిస్తుండడంతో ఆన్‌లైన్ ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

– ఎంపీడీఓ వెంకటేశ్వరరావు

పెన్‌పహాడ్ : పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు అడ్డంకులు కలుగుతున్నాయి. సర్వేలో సిబ్బంది సేకరించిన దరఖాస్తుదారుల వివరాలు ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేసేందుకు నెట్‌వర్క్, సర్వర్ సమస్య వేధిస్తోంది. మండలంలో 29 గ్రామ పంచాయతీల్లో సర్వే చేపట్టినప్పటికీ సర్వర్ సమస్యతో ఆన్‌లైన్ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. మరో పక్షం రోజుల్లో సర్వేతో పాటు ఆన్‌లైన్ ప్రక్రియ కూడా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో సర్వే సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు.

6,300 మంది దరఖాస్తులే ఆన్‌లైన్

మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందిరమ్మ ఇళ్ల కోసం 12,156 మంది దరఖాస్తు చేసుకున్నారు. వాటిని గతంలో ఆన్‌లైన్ చేశారు. గ్రామ కార్యదర్శులు ఆన్‌లైన్ ఆధారంగా దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు నమోదు చేస్తున్నారు. మండలంలో ఆయా గ్రామాల వారీగా సిబ్బంది పనిలో నిమగ్నమయ్యారు. కానీ నెట్‌వర్క్, సర్వర్ సమస్యతో మండలంలో సర్వే వేగవంతంగా ముందుకు సాగడం లేదు. ఇప్పటి వరకు 6,300 దరఖాస్తులు ఆన్‌లైన్ చేశారు.

వివరాల సేకరణ ఇలా...

సర్వే సిబ్బంది దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి పూరిల్లు, రేకుల ఇల్లు, పెంకుటిల్లు, అద్దె ఇల్లు తదితరాల్లో నివాసం ఉంటున్న వివరాలు సేకరిస్తున్నారు. దరఖాస్తుదారుల కుటుంబ సభ్యులతో కలిసి ఫొటో సేకరిస్తున్నారు. ఇంటి లోపలి భాగం, పైభాగం వివరాలు యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. దరఖాస్తుదారుడి ఇంటి నిర్మాణానికి స్థలం ఉంటే ఫొటో సేకరిస్తారు. అందుకు సంబంధించిన పత్రాన్ని ఫొటో తీస్తారు. గతంలో ఏదైనా ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధిపొంది ఉంటే వివరాలు ఆరా తీస్తున్నారు. కుటుంబంలో ఒంటరి మహిళ, దివ్యాంగులు, వితంతు మహిళలు ఉంటే సమాచారం సేకరిస్తున్నారు. సర్వర్ సమస్యతో సేకరించిన వివరాలు ఆన్‌లైన్ యాప్‌లో అప్‌లోడ్ కాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు.

వర్షానికి తడిసిన సన్నధాన్యం





అల్పపీడన ప్రభావంతో బుధవారం కురిసిన తేలికపాటి వర్షానికి అర్వపల్లి కొనుగోలు కేంద్రంలో సన్నధాన్యం రాశులు తడిసాయి. రాశులపై పట్టాలు కప్పినప్పటికీ అడుగు భాగంలో కొంత ధాన్యం తడిసింది. రాశులపై కప్పిన పట్టాలపై నీళ్లు చేరాయి. కాంటాలై ఎగుమతి కాని ధాన్యం బస్తాలు కూడా తడిసాయి. కొనుగోళ్లను వెంటనే పూర్తిచేయాలని అధికారులకు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. – అర్వపల్లి